కసాయి తండ్రి

ప్రొద్దుటూరు క్రైం : కన్న పిల్లలకు చిన్న గాయమైతే ఏ తండ్రి తట్టుకోలేడు. అయితే ఈ తండ్రిది రాతిగుండె. కుమారుడనే కనికరం లేదు. విచక్షణా రహితంగా కొట్టడంతో తన నాలుగేళ్ల కుమారుడికి చెయ్యి విరిగింది. విరిగిన చెయ్యితో రెండు నెలలుగా పసి బాలుడు బాధ పడుతున్నా తండ్రి హృదయం చలించలేదు. అంతటితో ఆగక ఆరోగ్యం బాగలేని కుమారుడ్ని విచక్షణా రహితంగా కొట్టడంతో ముస్తఖీమ్ (4) అనే బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన ప్రొద్దుటూరులోని ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన మేరకు.. పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని కాల్వకట్టకు చెందిన ఇమ్రాన్ ఆలీ ఎలక్ట్రీషియన్ పని చేస్తుంటాడు. అతనికి రుబీనా అనే కుమార్తెతోపాటు ముస్తఖీమ్ అనే నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. కుమారుడు పుట్టిన నాలుగు రోజులకే భార్య షాబిరున్ అనారోగ్యంతో మృతి చెందింది. ఏడాదిన్నర క్రితం అతను రెండో పెళ్లి చేసుకున్నాడు. రెండు నెలల క్రితం ఇమ్రాన్ ఆలీ కొట్టడంతో కుమారుడి చెయ్యి విరిగింది. మనవడిని చిత్రహింసలకు గురి చేస్తున్నారని తెలుసుకొని ఉరుటూరులో ఉంటున్న బాలుడి అమ్మమ్మ మస్తాన్‌బీ 10 రోజుల క్రితం ప్రొద్దుటూరుకు వచ్చింది. పిల్లాడిని ఎందుకు కొట్టి చంపుతావు.. మాకు ఇస్తే తీసుకెళ్లి పోషించుకుంటామని అడిగింది. అయితే అతను అందుకు ఒప్పుకోలేదు.


ముస్తఖీమ్ (ఫైల్)

బాలుడి మృతదేహాన్ని ఖననం చేయాలని ప్రయత్నిస్తుండగా..

కుమారుడు ముస్తఖీమ్‌ను ఆదివారం రాత్రి నుంచి తండ్రి విపరీతంగా కొట్టాడు. దెబ్బలకు తట్టుకోలేక బాలుడు కుప్పకూలి పోయాడు. కొద్ది సేపటి తర్వాత చనిపోయాడు. సాధారణ మృతిగా చిత్రీకరించి ముస్తఖీమ్ మృతదేహాన్ని సోమవారం ఉదయం ఖననం చేయాలని అనుకున్నాడు. మనవడు ముస్తఖీమ్ చనిపోయాడని బంధువులు మస్తాన్‌బీకి ఫోన్ చేశారు. ఆమె తన కుమార్తెలను వెంట బెట్టుకొని హుటాహుటిన ప్రొద్దుటూరుకు వచ్చింది. వారిని చూసిన ఇమ్రాన్ ఆలీ ఎందుకు ఇక్కడికి వచ్చారని కోపోద్రిక్తుడయ్యాడు. ఈ క్రమంలోనే బాలుడి మృతదేహానికి చుట్టిన గుడ్డను తీసి చూడగా రక్తపు గాయాలు కనిపించాయి. అనుమానం రావడంతో మస్తాన్‌బీ పోలీసులకు సమాచారం అందించింది. నా మనవడిని కొట్టి చంపి ఎవరికీ తెలియకుండా ఖననం చేయాలని ప్రయత్నించారని మస్తాన్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీకాంత్ తెలిపారు.

టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

పులివెందుల : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నుంచి నేతలు, కార్యకర్తలు భారీగా వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారు. సోమవారం పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల టౌన్, సింహాద్రిపురం మండలంలోని లోమడ, బలపనూరు గ్రామాలకు చెందిన 50 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కొమెర హరినాథ్‌తోపాటు వారి బంధువులు, అనుచరులు కుల్లాయప్ప, శంకర్, హరీష్, సాంబశివ, శశికిరణ్, సాయికుమార్, ప్రసాద్, ధరణి, ఈశ్వర్, హబీబుల్లా, షేక్ అలీ, షేక్ మస్తాన్, పెద్దన్న, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్, మనోహర్, రాజేష్‌గౌడ్, రామాంజనేయ రెడ్డి, ముబారక్, మారుతి, యశ్వంత్, నాగేంద్ర, వంశీలతోపాటు పలు కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరారు. కడపరోడ్డులో ఉన్న హరినాథ్ ఇంటికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డిలు చేరుకుని వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వారితో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందని, వారు పార్టీలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొమెర హరినాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు పులివెందుల ప్రాంతానికి, ప్రజలకు చేస్తున్న సేవలను చూసి ఆకర్షితులమై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు అఖండ మెజార్టీతో గెలిచేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, వేముల జెడ్పీటీసీ బయపురెడ్డి, మాజీ సింగిల్ విండో ఈశ్వరయ్య, వేముల మండల పరిశీలకులు రామలింగారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి కుమారుడు రోహన్ నాగిరెడ్డి, హేమాద్రిరెడ్డి, గండి ఆలయ చైర్మన్ చైతన్య, కౌన్సిలర్లు కోడిరమణ, కిషోర్, డేనియల్‌తోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.


పులివెందుల : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులు

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు

రాజుపాళెం: మండలంలో 46 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని టంగుటూరులో 10 మంది, వెలవలిలో 12 మంది, పర్లపాడులో 12 మంది, వెంగళాయపల్లెలో 5 గురు, కుమ్మరపల్లె, గోపల్లెలో 7 గురు వలంటీర్లు రాజీనామా పత్రాలను ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. వలంటీర్‌గా పనిచేయడం వలన ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు ఇబ్బందిగా ఉందని, రాజీనామా చేస్తే ప్రత్యక్షంగా ఓటర్లను కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయిస్తామని ప్రకటించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

మైదుకూరు: మైదుకూరు మండలం, మున్సిపాలిటీలో సోమవారం 29 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. మండలంలోని గంజికుంట పంచాయతీ సచివాలయంలోని 20 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తూ రాజీనామా లేఖలను ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్‌కు అందజేశారు. అదే విధంగా మున్సిపాలిటీలోని ఆరో వార్డుకు చెందిన 9 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాకు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ తమ నీతి నిజాయితీని శంకిస్తూ కొందరు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం తమను బాధించిందని పేర్కొన్నారు. అందుకే తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు తమ వంతు కృషి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.


రాజీనామా పత్రాలు ఎంపీడీఓకు అందిస్తున్న వలంటీర్లు

గడ్డివామి దగ్ధం

గోపవరం: మండలంలోని బుచ్చనపల్లెలో సోమవారం గడ్డివామి దగ్ధమైంది. సిద్దవటం వెంకటసుబ్బయ్య అనే రైతు వరిపంట సాగు చేశారు. కోత పూర్తయిన తర్వాత పొలంలోనే గడ్డిని వామి వేశాడు. సోమవారం ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో బద్వేలు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సిబ్బంది మంటలను అదుపు చేశారు. గడ్డివామి పూర్తిగా దగ్ధం కావడంతో సుమారు రూ.20 వేలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ లేక ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టి ఉంటారని ఫైర్ సిబ్బంది భావిస్తున్నారు.

బావమరదులు తిట్టారని బావ ఆత్మహత్య

ప్రొద్దుటూరు క్రైం : బావమరదులు తిట్టారని కలత చెంది మల్లయ్య (34) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ప్రొద్దుటూరులో చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన మేరకు.. పట్టణంలోని పవర్‌హౌస్ రోడ్డుకు చెందిన మల్లయ్య జేసీబీ వెంట పనికి వెళ్తుంటాడు. అతనికి భార్య సంధ్యతోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మల్లయ్య కుటుంబ సభ్యులు నాలుగు నెలల నుంచి మిట్టమడి వీధిలోని ఒక బాడుగ ఇంట్లో ఉంటున్నారు. ఆయన మరో ముగ్గురు సోదరులు మాత్రం పవర్‌హౌస్ రోడ్డులోని సొంత ఇంట్లోనే ఉన్నారు. నాలుగు రోజుల క్రితం మల్లయ్యతో భార్య గొడవ పడి దొరసానిపల్లెలోని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మల్లయ్య ఇద్దరు కుమార్తెలను తీసుకొని ఆదివారం పవర్‌హౌస్ రోడ్డులోని సొంత ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో సంధ్య సోదరులు సోమవారం మల్లయ్య ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లారు. తన అక్కను ఎందుకు కొట్టావంటూ వారు మల్లయ్యతో గొడవ పడ్డారు. అక్కడ వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో మనస్తాపానికి గురైన మల్లయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో మూడవ అంతస్తులోని గదిలోకి వెళ్లి ఇనుప కొక్కికి పంచె చుట్టుకొని ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసే సరికి అప్పటికే అతను మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ తెలిపారు.


మల్లయ్య మృతదేహం

శివరామ్‌పై హత్య కుట్ర భగ్నం

ఖాజీపేట : ఇటీవల తెలుగుదేశం నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన నేట్లపల్లి శివరామ్‌ను హత్య చేయడానికి ప్రయత్నించిన కుట్ర భగ్నమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రావులపల్లె గ్రామంలో వైఎస్సార్ సీపీలో చేరికలు ఉన్న సందర్భంగా.. కార్యక్రమంలో పాల్గొనేందుకు తన ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై నేట్లపల్లి శివరామ్ బయలు దేరారు. నాగసానిపల్లె గ్రామం చిలక్కనం వద్దకు రాగానే కారుతో ఢీకొట్టారు. బైక్ నుంచి కింద పడగానే దాడి చేసేందుకు కొందరు వ్యక్తులు రాడ్లు తీసుకుని దిగారు. ఇంతలోనే అక్కడికి తుఫాన్ వాహనం రావడం, అందులోని వారు అతనికి అండగా నిలవడంతో వారు పరారయ్యారు. వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డికి విషయం తెలపగానే సహాయం చేయడానికి వెళ్లాడు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరినందునే తనపై హత్యాయత్నం చేయడం జరిగిందని అన్నారు. తనకు ఏదైనా జరిగితే పుట్టా సుధాకర్ యాదవ్‌దే బాధ్యత అన్నారు.

దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

నేట్ల శివరామ్‌పై దాడికి ప్రయత్నం చేయడం దారుణం, హేయమైన చర్య అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. దాడి జరిగిన విషయం తెలియగానే ఎమ్మెల్యే తీవ్రంగా సప్పందించారు. సీఐతో నేరుగా మాట్లాడారు. పరిశీలించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



పనిచేసే ప్రభుత్వానికే ఓటేయండి



ముస్లిం నాయకులతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: అభివృద్ధిని చూసి, పనిచేసే ప్రభుత్వానికే ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. ప్రొద్దుటూరు మండలంలోని గోప వరం గ్రామ పంచాయతీ పాట్టిపాడు రోడ్డులో సోమవారం ఎమ్మెల్యే, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోషా, మాజీ సర్పంచ్ దేవీప్రసాద్‌రెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, రాజుపాళెం మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు నరసింహారెడ్డి, పవన్‌రెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైస్ ఎంపీపీ ఆసం దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు.

బీసీ భవన్‌కు స్థలం కేటాయిస్తా

బీసీ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తానని రాచమల్లు శివప్రసాదరెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక నందిని క్లాత్ మార్కెట్‌లోని ప్రొద్దుటూరు బీసీ సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలకు వ్యతిరేకంగా ఎప్పుడూ ప్రవర్తించలేదని తెలిపారు.సమావేశంలో బీసీ సమాఖ్య గౌరవ సలహాదారులు బండారు సూర్యనారాయణ, రాగా నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సందు శివనారాయణ, ఉపాధ్యక్షుడు గుర్రప్ప, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్లు ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు కమాల్, జిలాన్, వడ్ల ఖలీల్, సత్యం, వార్డు ఇన్‌చార్జిలు హిదాయత్ పాల్గొన్నారు.

రఘురామిరెడ్డిని గెలిపించుకుంటాం

బ్రహ్మంగారిమఠం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిని గెలిపించుకుందామని డి.నేలటూరు పంచాయతీ నాయకులు గోపిరెడ్డిపల్లె రామయ్య, డి.నేలటూరు బంగారు శ్రీరామరాజు, రాజుపేట మస్తాన్, సాదిక్‌వలి పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి. సింగల్‌విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి స్థానిక నాయకుడు కొండా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యేతో డి. నేలటూరు నాయకులు భేటీ అయ్యారు.



నేడు కవి సమ్మేళనం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలోని గ్రంథాలయంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు రామరాజభూషణ సాహితీ పీఠం ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకుడు కిశోర్‌రాజు తెలిపారు. కవులు చదువులబాబు, కాశీవరపు వెంకటసుబ్బయ్య, పల్లా రామారావు, కామనూరు రామమోహన్ పాల్గొంటారని పేర్కొన్నారు.













అరటి తోట దగ్ధం

కాశినాయన: మండలంలోని ఆకులనారాయణపల్లె గ్రామానికి చెందిన గోగులమూరి చిన్నశేషారెడ్డికి 4 ఎకరాల్లో అరటి పంట సాగు చేశాడు. అయితే సోమవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో గాలికి విద్యుత్ వైర్లు తగులుకుని మంటలు చెలరేగి అరటి పంట కాలిపోయినట్లు తెలిపారు. సుమారు రూ.4 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మంచి చేశాం.. ఆదరించండి



ప్రచారం చేస్తున్న డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్: నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పాలన అందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని శీలంవారిపల్లె, లక్ష్మీపాలెం ఎస్సీకాలనీ, వల్లెరవారిపల్లె ఎస్సీకాలనీల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, కౌన్సిలర్లు వరలక్ష్మి, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్నకు మరోసారి అవకాశమివ్వండి

పోరుమామిళ్ల: ప్రజలకు మేలు చేసిన సీఎం జగనన్నకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కోరారు. సోమవారం కవలకుంట్ల హరిజనవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మోసపూరిత హామీలతో వస్తున్నారని, వారి మాటలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ సూచించారు. సీఆర్‌ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జెడ్పీటీసీ ప్రసాద్, వైస్‌ఎంపీపీ రాజశేఖర్, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవరి పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

పోరుమామిళ్ల: రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అని వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త ఎన్. విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. రంజాన్ మాసం నేపథ్యంలో సోమవారం ఆయన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రభంజన్‌కుమార్, బి.కోడూరు జెడ్పీటీసీ దావీదు, చెన్నకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి, బాల అంకిరెడ్డి, బాల గురివిరెడ్డి, నంగా వసంతరాయలు పాల్గొన్నారు.

దువ్వూరు: మండలంలోని చింతకుంట గ్రామంలో సోమవారం సర్పంచ్ కోగటం వీరారెడ్డి పంచాయతీలోని దాదాపు 2వేల మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.









